ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
శుక్రవారం 16 ఆగస్టు 2024





పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఆది శ్రీనివాస్

మెరుగైన పాలన..
సంక్షేమ పథకాల అమలు





మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

- నేతన్నల భరోసాకు చర్యలు
- త్వరలో రైతు భరోసా పథకం
- అభయ హస్తం ఆరు గ్యారంటీల అమలు
- రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కార్యాచరణ సిద్ధం
- స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- జిల్లాలో ఘనంగా వేడుకలు



జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోంది. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూనే సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని రాష్ట్రం వేగంగా అభి వృద్ధి చెందేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా స్వా తంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. జిల్లా జడ్జి ప్రేమలత, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు వేడు కల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తుందని ఒక పనిచేసే వరకు అసా. ధ్యంగానే కనపడుతుందనే మాటలు రుణమాఫీ అంశానికి సరిగ్గా సరి పోతాయని అన్నారు. గత ప్రభుత్వాలు అసాధ్యమని చెప్పినా రుణమాఫీ ప్రజా ప్రభుత్వం సుసాధ్యం చేసిందని అన్నారు. జిల్లాలో మొదటి, రెండవ విడతల్లో 35700 మంది రైతలకు రూ.283.43 కోట్లు, మూడవ విడతలో 2 లక్షల వరకు రుణమాఫీ కానుందని అన్నారు. సాగు చేసుకునే రైతులకు ఎకరానికి రూ 15 వేల పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వ త్వరలో ప్రారంభిస్తుందని అన్నారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు ఆర్థిక సాయం అందించే నూతన పథకాన్ని ఈ సంవత్సరం ప్రారంభించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించామని అన్నారు. పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తుందన్నారు. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించిందని వానాకాలం పంట సీజన్ నుంచే ఈ పథకం అమలవుతుందని అన్నారు.

● 48 గంటల నుంచే గ్యారంటీ పథకాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల నుంచే గ్యారంటీ పథకాలు అమలు చేయడం ప్రారంభించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.44.93 కోట్ల విలువైన జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారని అన్నారు. రూ 500లకే గ్యాస్ సిలెండర్ సరఫరా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లాలో ఇప్పటి వరకు 95,146 మందికి బ్యాంక్ ఖాతాల్లో రూ.5 కోట్ల సబ్సిడీ జమ చేశామని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి జిల్లాలో 4.42 లక్షల జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.16.95 కోట్లు గృహజ్యోతి కింద చెల్లించడం జరిగిందని అన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి వీటీడీఏకు ఈ బడ్జెట్‌లో రూ. 50కోట్లు కేటాయించడం జరిగిందని ఆది శ్రీనివాస్ అన్నారు. భక్తులకు సులభంగా, వేగంగా దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనాన్ని అమల్లోకి తీసువచ్చామని అన్నారు. భక్తులకు వసతి కల్పించేందుకు రూ 32 కోట్ల తో గుడిచెరువు స్థలంలో 96 గదులను నిర్మించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని అన్నారు. రాజన్న కోడెలకు ఇబ్బందులు కలగకుండా రూ 66 లక్షలతో షెడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకవచ్చామని అన్నారు. రైతులు స్వచ్ఛంద సంస్థలకు 1500 కోడెలను అప్పగించామని అన్నారు. వీటీడీఏ నిధులు రూ 9.99 కోట్లతో బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు రూ. 12 కోట్లతో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడిచెరువులో బండ్ అండ్ పార్కు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

● అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీస్కూల్‌లు...

మహిళ శిశు దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ ఎంతో ప్రాధాన్యత కల్పించిఒందని అంగన్ వాడీ కేంద్రాలను ప్రీ స్కూల్‌లుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. జిల్లాలోని 587 అంగన్‌వాడీ కేంద్రాల్లో 560 మంది అంగన్‌వాడీ టీచర్లకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. 15374 మంది పిల్లలకు యూనిఫాం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సఖి కేంద్రం ద్వారా 1126 కేసులు నమోదు కాగా 799 కేసులు పరిష్కరించామని అన్నారు. వీర్నపల్లి మండలానికి చెందిన మధులత పాట్నా ఐఐటీలో సీటు సాధించగా ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం కార్యక్రమాలు రూపొందించిందన్నారు.



జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా జడ్జి ప్రేమలత తదితరులు

● ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు

రాష్ట్రంలోని మహిళ సంఘా ల్లో ఉన్న 63 లక్షల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ఇందిరా మహిళశక్తి పథ కాన్ని ప్రభుత్వ రూపొందించిందని వచ్చే ఐదేండ్లలో దాదాపు లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. 12 రకాల వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్లు నెలకొ ల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు చిన్నతరహా పరిశ్రమల పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఇందిర జీవిత బీమా పథకంలో సంఘాల్లో ఉన్న మహిళలకు రూ.10 లక్షల ప్రమాద బీమాను ప్రభు త్వం కల్పించిందని అన్నా రు. మహిళా సంఘా లకు రుణాలు, నిరు ద్యో గ

నేతన్నలకు భరోసాకు చర్యలు

సిరిసిల్లలోని నేతన్నలకు భరోసా కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం క్లాత్ ఉత్పత్తి అర్డర్లు అందించామని అన్నారు. జిల్లాలోని మహిళ సంఘాల ద్వారా యూనిఫాంలు కుట్టించి విద్యార్థులకు పంపిణీ చేశామని అన్నారు. రూ 28.84 కోట్ల విలువైన అర్డర్లు సిరిసిల్ల నేత పరిశ్రమకు అందజేశామని అన్నారు. రూ. 19.54 కోట్లు చెల్లించడం జరిగిందని, బతుకమ్మ చీరల అర్డర్ల బకాయిలు రూ.247 కోట్లు ఉండగా రూ.155 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. నేతన్న బీమాపథకంలో 4,706 మందికి మరమగ్గాల కార్మికులకు బీమా కల్పించడం జరిగిందని ఇప్పటి వరకు 38 మంది కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.1.90 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. నమోదు కాని కార్మికులకు మరోసారి అవకాశం కల్పించడం జరిగిందని, ఇప్పటి వరకు 800 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీ అందజేయడం జరుగుతుందని, పరిశ్రమకు యధావిధిగా పెద మొత్తంలో అర్డర్లు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

● పటిష్టంగా శాంతి భద్రతలు.

జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణ పటిష్టంగా జరుగుతుందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. నషాముక్త్ భారత్ అభియన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల రహిత దేశాన్ని సృష్టించడానికి మన బాధ్యత నిర్వర్తించాలన్నారు. దేశంలోని పౌరులందరూ ఎన్ఎంబీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులోని ప్రతిజ్ఞపై సంతకం చేయడం ద్వారా డ్రగ్స్ సంకెళ్ల నుంచి విముక్తి పొందుదామని అన్నారు. డ్రగ్స్ అంశంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి పనులకు రూ.350 కోట్ల వ్యయం

జిల్లాలోని 9,10,11, ప్యాకేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా రూ.350 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి చెరువు నింపి పంటల సాగుకు భరోసా కలిస్తామని అన్నారు. జిల్లాలోని ముంపు గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇండ్లు లేనివారికి పక్కా ఇండ్లు, ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. జిల్లాలోని రహదారుల నిర్మాణాల అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. చందుర్తి నుంచి మోత్కురావుపేట రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు రానున్నాయని త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజతకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని అన్నారు. అయిల్ పాం సాగును ప్రోత్సహించేందుకు డ్రిప్ పరికరాలపై సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసిందని అన్నారు. గతంలో భూరికార్డుల నిర్వహణలో జరిగిన పొరపాట్లను సవరించే దిశగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



మహిళా సంఘాలకు రుణాల చెక్కు అందిస్తున్న అది శ్రీనివాస్



అగ్నిమాపక వాహనాన్ని పరిశీలిస్తున్న విప్, కలెక్టర్, ఎస్పీ



స్టాళ్ల పరిశీలన



విద్యార్థినుల బృందానికి మెమెంటో అందిస్తున్న అది శ్రీనివాస్

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

వీర్నపల్లి, ఆగస్టు 15: తండాల్లో విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించాలని గిరిజనులు కోరారు. వీర్నపల్లి మండలంలోని జవహర్లాల్ నాయక్ తండా, బంగిరెడ్డి తండా గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్ లో వోల్టేజ్ కారణంగా గత ఐదు రోజులుగా విద్యుత్ సరిగా రావడంలేదని గురువారం గిరిజనులు నిరసన తెలిపారు. విద్యుత్ లేకపోవడంతో తాగడానికి నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అధికారులు పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. వెంటనే లోఓల్టేజ్ సమస్య తీర్చాలని అధికారులను వేడుకున్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ కల్చరల్, ఆగస్టు 15 : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు రోజు కావడంతో ఉదయాన్ని భక్తులు రాజన్న ఆలయానికి చేరుకుని కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం కోడెమొక్కులు చెల్లించుకుని తరించారు.ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ ఏఈవో రమేష్‌బాబు, పీఆర్వో రాజన్‌బాబు, ఎడ్ల శివసాయి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని సేవలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్ గురువారం రాజన్న సేవలో పాల్గొన్నారు.

త్యాగధనుల పుణ్యఫలమే స్వాతంత్ర్యం

● ఎస్పీ అఖిల్ మహాజన్



జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి ఎన్. ప్రేమలత

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 15: త్యాగధనుల పుణ్యఫలమే స్వాతంత్ర్యం అని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో, పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో జాతీయ జెండాను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కష్టనష్టాలకు ఓర్చి వారి విలువైన జీవితాలను , ప్రాణాలను త్యాగం చేసిన ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు. బాధ్యతగా ప్రజాసేవ కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, సర్వర్, ఆర్ఐలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో...

జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సృజన, ఏపిపిలు సందీప్, సతీష్, నర్సింగరావు, శ్రీనివాస్, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్యద ర్శి వెంకటిలు పాల్గొన్నారు. సిరిసిల్ల డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ కృష్ణ, అగ్నిమాపక కార్యాలయంలో ఫైర్ అధికారి నరేందర్, అటవీశాఖ కార్యాలయంలో ఇంచార్జి ఎఫ్ఆర్ఓ కల్పన జాతీయ జెండా ఆవిష్కరించారు.

సీఎం నుంచి పోలీస్ మెడల్ అందుకున్న చందుర్తి సీఐ



సీఎం నుంచి మెడల్ అందుకుంటున్న సీఐ

చందుర్తి, ఆగస్టు 15:చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని గోల్కొండలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మెడల్ అందుకున్నారు. ఎస్సై స్థాయి నుంచి సీఐగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు తమ సర్వీసులో విధి నిర్వహణలో అందించిన అత్యుత్తమ సేవలకుగాను కేంద్ర హోం శాఖ విశిష్ట సేవ 2023 కింద ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయ్యారు. తనకు ఇండియన్ పోలీస్ మెడల్ దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ మెడల్ తన బాధ్యతను మరింతగా పెంచుతుందని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

మా చిత్రంలో నటించే అవకాశం

★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో బాబా బాలమణి చిత్రం సెప్టెంబర్ 19న రామానాయుడు స్టూడియోలో షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి యాక్టింగ్ ఫ్రీ చేస్తున్నాం. మా సినిమాలో అవకాశం ఇస్తాం. వాటిని నటీనటుల కావాలి. మీ ఫోటోలు మా వాట్సాప్ నెం.7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. నరసింహారెడ్డి డైరెక్టర్.

AJH-002572

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

తల్లిని పట్టించుకోని కుమారులపై కేసు

మానకొండూర్, ఆగస్టు 15: తల్లిని భోజనం పెట్టకుండా పట్టించుకోని కుమారులపై గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి మల్లమ్మ (75) భర్త కనుకయ్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు చేశారు. కనుకయ్య సింగరేణిలో ఉద్యోగం చేశాడు. రిటైర్డు అయిన అనంతరం స్వగ్రామంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తు కుటుంబాన్ని పోషించుకునేవాడు. వృద్ధాప్యం రావడంతో ఇద్దరు కుమారులు వడ్లూరి కిష్టయ్య, వడ్లూరి కిరణ్‌కు చెరో ఎకరం భూమితో పాటు ఇల్లును సైతం సమానంగా పంపిణీ చేశాడు. తండ్రి మృతి చెందడంతో తల్లికి చెరో నెల భోజనం పెట్టాలని నిర్ణయించారు. పెద్ద కుమారుడు గ్రామంలోనే ఉంటున్నాడు. చిన్న కొడుకు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటున్నారు. చిన్న కొడుకుకు ఇచ్చిన ఇంట్లోనే చిన్న గదిలో మల్లమ్మ ఉంటున్నది. కాగా కుమారులు కొద్ది రోజులుగా భోజనం పెట్టకపోవడమే కాకుండా ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మల్లమ్మ ఆరుబయటనే ఆహారం లేకుండా ఉంటుందని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సదన్‌కుమార్ గురువారం గ్రామానికి వెళ్లారు. మల్లమ్మ భర్త కనుకయ్య ఫొటోను చూపిస్తూ సీఐ ఎదుట విలపించింది. ఇంటికి వేసిన తాళాలను గ్రామస్థులు పగులగొట్టారు. ఈ ఇంటిలోనే ఉండాలని వృద్ధురాలికి సీఐ సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న పెద్ద కొడుకుకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. వృద్ధురాలి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దు

- రైతుల ఆందోళన

శంకరపట్నం, ఆగస్టు 15: మండలంలోని ఆముదాలపల్లిలో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దని సమీప రైతులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దొంగల తిరుపతి, ఎర్ర సంపత్ తదితరులు మాట్లాడుతూ ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఈ మధ్య 271 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం స్థలం కొనుగోలు చేశారని చెప్పారు.. రైస్ మిల్లు నిర్మాణం చేపట్టేందుకు పర్మిషన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాగా రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టే 271 సర్వే నంబర్‌ను అనుకొని 269/ఏ/2 ఇంటి నిర్మాణం కోసం గతంలో నాలా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.. ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం చేసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాల పక్కకు రైసమిల్లు నిర్మాణం చేపడితే కాలుష్యంతో తాము ఇబ్బంది పడతామన్నారు. ఈ సమీపంలో గతంలోని బండ్ల బాటను పెద్ద బాటగా చూపించి అనుమతులు పొందుటకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టకుండా అనుమతులు నిలిపివేయాలని వారు కోరారు.

ఆవు దాడిలో పలువురికి గాయాలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని తిలక్‌నగర్, విఠల్‌నగర్‌లలో గురువారం ఓ ఆవు జనంపై దాడి చేసింది. రేబిస్ వ్యాధికి గురైన ఈ ఆవు జనంపై దూసుకువచ్చి దాడి చేసింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. మూడు డివిజన్లకు చెందిన సుమారు 50మంది ఈ ఆవును బంధించేందుకు నానా తంటాలు పడ్డారు. కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది గోవుల రక్షణ చేసే ఒక స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎట్టకేలకు దానిని బంధించి ఇందిరానగర్‌కు తరలించారు. అగాయి ఆవులపై పిచ్చి కుక్కలు దాడి చేయడం వల్ల అవి రేబిస్ వ్యాధికి గురవుతున్నాయి. ఒక్క వారంలోనే ఈ తరహా మూడు ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

శంకరపట్నం, ఆగస్టు 15: శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో కరీంనగర్-వరంగల్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి ప్రశాంత్ బుధవారం రాత్రి తన బైక్ పైన అదే గ్రామానికి చెందిన చల్లూరి నిఖిల్ (15)ను తీసుకొని పెట్రోల్ కోసం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బంక్‌కు వెళ్లారు. ప్లాస్టిక్ సీసాలో పెట్రోల్ తీసుకుని తిరిగి వెళ్తున్నప్పుడు ప్రశాంత్ తన బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో బైక్‌పైన వెనకాల కూర్చున్న చల్లూరి నిఖిల్ రోడ్డుపైన పడిపోయాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జమ్మికుంట, ఆగస్టు 15: జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనిలో ఐదు లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ | ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

DOUBLE BLOCK BUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | AMB ఎంబి - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

జగదాంబ - ఘట్‌కేసర్ | దేవి ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ | తారకరామ ఎ/సి - కాచిగూడ | పద్మావతి ఎ/సి - కాచిగూడ | శాంతి ఎ/సి - నారాయణగూడ | సాయిరాజా ఎ/సి - మూసీరాబాద్ | కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | విజేత 70 ఎ/సి - బోరబండ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్ | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | రామకృష్ణ 35 - అబిడ్స్ | అంజలి - సికింద్రాబాద్ | సాయిరామ్ - మల్కాజ్‌గిరి | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | ఈశ్వర్ - అత్తాపూర్ | సంగీత - ఆర్.సి.పురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక | తాళ్లూరి స్క్రీన్2 - ఇ.సి.ఐ.ఎల్ | తాళ్లూరి స్క్రీన్1 - ఇ.సి.ఐ.ఎల్ | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ | సరిత 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | సాయిపూజా ఎ/సి - సూరారం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | VLS శ్రీదేవి - చిలకలగూడ | MRR సాయిరామ్ - పోచంపల్లి | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ | జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల | శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ | వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్ | శైలేష్‌సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ | వెంకటసాయి ఎ/సి - కీసర | రాఘవేంద్ర ఎ/సి - బీబీనగర్ | ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా | నిజామాబాద్ జిల్లా | రంగారెడ్డి జిల్లా | మహబూబ్‌నగర్ జిల్లా | కరీంనగర్ జిల్లా | ఖమ్మం జిల్లా | రాయచూర్ జిల్లా | మెదక్ జిల్లా | నల్గొండ జిల్లా

SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటెదాన్ 9.00pm

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటెదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న హెడ్ కానిస్టేబుల్


ముఖ్యమంత్రి చేతులమీదుగా మెడల్‌ను అందుకుంటున్న శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు అందించే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)ను కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉండింటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. మానకొండూర్‌కు చెందిన శ్రీనివాస్ కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరి ఇప్పటి వరకు సేవా పథకం, 26 క్యాష్ రివార్డులు, 18 జీఎస్ఇలు, 1 కమాండేషన్, 9 ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ధర్మపురి, కరీంనగర్ టూటౌన్, అడవి ముత్తారం, పోత్కపల్లి, కరీంనగర్ వన్‌టౌన్, స్పెషల్ బ్రాంచ్ కరీంనగర్, స్పెషల్ బ్రాంచ్ సిరిసిల్ల, గంభీరావుపేటలో పనిచేశాడు. ప్రస్తుతం కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

గోదావరిఖని బస్టాండ్ కాలనీలో వివాదం

- ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య గొడవ

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని బస్టాండ్ కాలనీలో బుధవారం రాత్రి వివాదం చోటు చేసుకుంది. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐఎన్‌టీ యూసీ నాయకురాలు జనగామ స్వప్న మధ్య గొడవ జరిగింది. పరస్పర దూషణలు, దాడుల వరకు పరిస్థితి వెళ్లింది. ఈ గొడవలో జనగామ స్వప్న తలకు రక్తగాయమైంది. తనపై ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, విజయ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి దాడి చేసినట్టు బాధితురాలు ఆరోపించింది. కాగా తన నివాసంలో బంధువుల కుటుంబ వివాదంపై మాట్లాడుతుండగా స్వప్న అక్కడికి వచ్చి గొడవ చేసిందని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య తెలిపారు. ఇరు వర్గాలు పరస్పరం గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశాయి. విచారణ జరుపుతున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.


దాడిలో గాయపడిన జనగామ స్వప్న

హెల్త్ అసిస్టెంట్ వేధిస్తున్నాడని పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి


ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 15: పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్ గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. నగరపాలక సంస్థలో డీజిల్ బాధ్యతలు చూసే హెల్త్ అసిస్టెంట్ తనను వేధిస్తున్నాడని ఆరోపించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కార్యాలయ ఆవరణలో మేయర్ అనీల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తుండగా అక్కడికి చేరుకున్న విజయ్‌కుమార్ ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే పక్కన ఉన్న శానిటేషన్ ఉద్యోగులు, కార్మికులు అడ్డుకుని దూరంగా లాక్కువెళ్లారు. తనను హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ నానా రకాలుగా వేధిస్తున్నాడని, ట్రాలీ డ్రైవర్ అయిన తనకు ట్రాలీ ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. ఒకరోజు రామగుండం, ఒక రోజు యైటింక్లయిన్‌కాలనీ అంటూ ఇష్టానుసారంగా పంపుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారికి డ్రైవర్ జాబితాలో వేతనాలు ఇచ్చి తనకు మాత్రం వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఈ విషయమై రాష్ట్ర ఎస్‌సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన మేయర్ బంగి అనీల్ కుమార్‌కు సూచించారు.

కోలాహలంగా తీజ్ పండుగ

గంభీరావుపేట, ఆగస్ట్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాల్లో పలు చోట్ల గురువారం తీజ్ పండుగను కోలాహలంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటతండ, జగదాంబతండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోధుమలతో చేసిన తీజ్‌ను తొమ్మిది రోజుల పాటు పూజిస్తారు. తొమ్మిది రోజుల అనంతరం సంప్రదాయంగా నృత్యాలతో వెళ్లి సమీప చెరువుల్లో గోదుమనారు తీజ్‌ను నిమజ్జనం చేశారు. పెద్ద సంఖ్యలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ తాండ గ్రామంలో గురువారం తండా ప్రజలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు, ఆటపాటలు అకట్టుకున్నాయి. మహిళలు ఎంతో నిష్టతో గోధుమ గడ్డిని పెంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్ నాయక్, శేఖర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని రాజారాం తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజనుల సాంప్రదాయ పండగ తీజ్ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యేకు గిరిజ నులు ఘన స్వాగతం పలికారు. మొలకెత్తిన విత్తనాలను తలపై పెట్టుకుని ఊరి చివర దాకా చిన్నారులు, మహిళలు డప్పు చప్పుళ్ళతో చేరుకున్నారు. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతినాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రాజారాం తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్


తిమ్మాపూర్ తండాలో తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు


లింగన్నపేటలో తీజ్‌ను ఊరేగిస్తున్న యువతులు

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల


శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు

జగిత్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడు దలను గురువారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 48.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 4,303 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,537 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, హైదరాబాద్, ఆయా నియోజకవర్గాల ప్రజల తాగు నీటి అవసరాల కోసం 452 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.824 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గుముఖం పట్టడంతో కేవలం ఒక మోటార్ నుంచే నీటిని ఎత్తిపోస్తున్నారు.

లారీపై నుంచి పడి హమాలీ మృతి

సుల్తానాబాద్, ఆగస్టు 15: గోదాములో పనిచేసే ఓ హమాలీ రాత్రి గదిలో ఉక్కపోత భరించలేక లారీపై పడుకొని నిద్రపోయాడు. ప్రమాదవశాత్తు నిద్రలో కింద పడడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృతిచెందాడు. సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కనున్న ఓ గోదాములో బీహార్‌కు చెందిన నీతూ కుమార్ సదా(22) అనే హమాలీ పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి గోదాం ఆవరణలో ఉన్న కార్మికుల గదిలో ఉక్కపోతగా ఉండడంతో గోదాం ఆవరణలో ఉన్న ఓ లారీపై పడుకున్నాడు. నిద్రలో లారీపై ఉన్న కవర్ జారీ అతను కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికంగా చికిత్స అనంతరం అతడిని ఎంజీఎంకు తరలిస్తుండగా గురువారం మృతిచెందాడు. తండ్రి త్రిభువన్ సదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

సుల్తానాబాద్, ఆగస్టు 15: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఐదు రోజుల తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన సుగ్లాంపల్లికి చెందిన చెలకల వినయ్(21) ఈనెల 9న పురుగుల మందు తాగాడు. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో కూడా సోషల్ మీడియాలో పెట్టాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఐదు రోజుల తర్వాత బుధవారం మృతి చెందాడని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం


శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఆగస్టు 15: మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఉత్కం శ్రీనివాస్‌గౌడ్(49) మృతదేహం గురు వారం స్వగ్రామానికి చెరుకుంది. ఉత్కం శ్రీనివాస్ గౌడ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన గత ఆరు నెలల క్రితం అప్పు చేసి దుబాయికి వెళ్లాడు. గత నెల రోజుల క్రితం శ్రీనివాస్ గౌడ్ అక్కడ ఎండదెబ్బ తగి మృతి చెందినట్లు అతని స్నేహితులు, తోట కార్మికులు ఇంటికి ఫోన్ ద్వార సమాచారం అందించారు. గల్ఫ్ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మృతదేహం నెల రోజుల తరువాత స్వగ్రామానికి చెరుకుంది. స్వగామానికి శ్రీనివాస్ మృత దేహం రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నాటాయి. శ్రీనివాస్ గౌడ్ అంత్యక్రియలు స్నేహితులు డబ్బులు ప్రోగ్ చేసి నిర్వహించారు. ఉపాదికి 6 నెల క్రితం వెళ్లిన శ్రీనివాస్ మృత దేహంగా రావడంతో ఆ గ్రామంలో విషాదం నింపింది. శ్రీనివాస్ కుటుంబంను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కొరుతున్నారు. శ్రీనివాస్‌కు బార్య సుమలతతో పాటు కుమార్తె వైష్ణవి డీగ్రీ, అర్షవర్ధన్ కుమారుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

గణేశ్‌నగర్, ఆగస్టు 15: విద్యుత్ వినియోగదారులు ఇకపైన ఫోన్ పే, భీమ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ తెలిపారు. బీబీపీఎస్ సర్వీస్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

గన్నేరువరం, ఆగస్టు 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గురువారం వారు చదువుకున్న పాఠశాలకు 40వేల విలువ గల కంప్యూటర్, పోడియం, కార్పెట్లను గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎచ్ఎం రామయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఐలయ్య అంజయ్య, రమేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, రాము, ధీమంత్, శేఖర్, సునంద్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెల్లెలిపై అన్న దాడి

- ప్రేమ వ్యవహారంలో అనుమానంతోనే...

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15: మండలంలో ఓ వ్యక్తితో ప్రేమ వ్యవహారం నడిపిస్తుందన్న అనుమానంతో చెల్లెలిపై అన్న కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మెట్ పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం గాంధీనగర్‌కు చెందిన బోదసు మానస ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామ శివారులో బ్యాంక్ సెక్టార్‌కు సంబంధించిన వాటిలో కోచింగ్ తీసుకుం టోంది. మానస అన్న రాజు కూడా అదే సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. కొంత కాలంగా చెల్లెలి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన అన్న, చెల్లెల్ని పలుమార్లు మం దలించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని సత్యక్కపల్లె గ్రామ శివారులోని వరద కాలువ వైపు చెల్లెల్ని ద్విచక్ర వా హనంపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చెల్లెలితో గొడవకు దిగాడు. కోపంతో చెల్లె తలపై కర్రతో తీవ్రంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తలపై తీవ్ర గాయాలు కావడంతో ప్రాణం పోయిందనుకుని వదిలేసి పరారయ్యాడు. అటుగా వెళ్తున్న రైతులు యువతిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని యువతిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. యువతి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. దాడి చేసిన రాజు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి

మెట్‌పల్లి, అగస్టు 15(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్, బీజేపీ సీనియర్ నాయకులు మర్రి పోచయ్య గురవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రి పోచయ్య కొంత కాలంగా అనా రోగ్యంలో బాధపడుతున్నాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్యం కోసం హైదరా బాద్‌లో ఓ ప్రవైట్ ఆసుపత్రిలో చేర్పి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న పోచయ్య పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు తెలిపారు. పోచయ్య మృతితో పట్టణంలో, వార్డులో విషాదచాయలు అలుముకున్నాయి. పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. మర్రి పోచయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బీజేపీ నాయకులు డాక్టర్ రఘు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, బీజేవైఎం నాయకులు నవీన్, అర్మూర్ రంజిత్ తెలిపారు.


మర్రి పోచయ్య(ఫైల్)

మాంసం దుకాణాల తనిఖీలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం రోజు మాంసం విక్రయాలు జరుపుతున్న మటన్, చికెన్ దుకాణాలపై గురువారం రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా దుకాణాల నుంచి 10కిలోల మాసం, నాలుగు వెయింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పంచనామా చేసి పూడ్చివేశారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు


సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీఈ రాజు


కరీంనగర్ రూరల్, ఆగస్టు 15: ఉత్తర విద్యుత్ పంపిణీ ఆధ్వర్యంలో గుర్తించిన కరీంనగర్ మండల పరిధిలోని ఉత్తమ ఉద్యోగులకు గురువారం హన్మకొండలోని విద్యుత్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఏడీఈ కొలుపుల రాజు, బొమ్మకల్ ఏఈ తిరుపతి, మొగ్దుంపూర్ ఏఈ నరేష్‌లకు సీఎండీ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు వినియోగ దారులకు సేవలందించిన డిస్కం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా బహుమతులు పొందిన ఏడీఈ రాజు, ఏఈ తిరుపతి, నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


ఇంట్లో ప్రార్థనలు..అడ్డుకున్న స్థానికులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: తీగలగుట్టపల్లిలోని ఆర్టీసీ కాలనీ రోడ్‌నంబర్-7లో గురువారం ఒక ఇంటిలో కొందరు ప్రార్థనల పేరిట పెద్దగా మైక్ సౌండ్ పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 15: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సుల్తానాబాద్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని నర్సయ్యపల్లిలో ఈ ఇసుక లారీని పట్టుకున్నామని, ఇది ఎక్కడ నుంచి తరలిస్తున్నారనే విషయమై విచారణ జరుపుతున్నామని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.







పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

ముస్తాబాద్, ఆగస్టు 15: మండలంలోని పోత్గల్ గ్రామానికి చెందిన వెన్నమనేని శ్రీనివాస్‌రావు కూతురు వెన్నమనేని హాన్సిక పుట్టిన సందర్భంగా రూ 1.50 లక్షల విలువ చేసే కంప్యూటర్లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించారు. మాజీ సర్పంచ్‌లు తన్నీరు గౌతంరావు, ద్యావతి పండరి, హెచ్‌ఎం రాధకిషన్‌రావు, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ ఉన్నారు.

గవర్నర్‌ను సన్మానించిన జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించారు. అనంతరం సిరిసిల్ల పవర్‌లూం కార్మికుల సమస్యలను గవర్నర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు సంగీతం శ్రీనివాస్, ప్రయాకర్‌రావు వేణుగోపాలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

గంభీరావుపేట, ఆగస్టు 15: మెమోరియల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని గ్రంథాలయం దాత కొండూరు జగన్మోహన్‌రావు అన్నారు. గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో జగన్మోహన్‌రావు సతీమణి విజయలక్ష్మి జ్ఞాపకార్థం రూ. 2 లక్షలతో ఏర్పాటు చేసిన మెమోరియల్ లైబ్రరీని ప్రారంభించి మాట్లాడారు.

గంభీరావుపేట మండలం గజసింగవరం పాఠశాలలో ఉత్తమ పలితాలు సాధించే 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి నగదుతో పాటు పుస్తకాలను విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. గతంలో ఇదే పాఠశాల విద్యార్థి పాము కాటుతో చనిపోగా, అప్పటి నుంచి ఆ విద్యార్థి జ్ఞాపకార్థం ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ప్రతి సంవత్సరం నగదు, పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

కోనరావుపేట ఆగస్టు 15: కోనరావుపేట మండలం భూక్య రెడ్డి తండాలో తీజ్ ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పాల్గొన్నారు. అనంతరం వట్టిమల్ల గ్రామంలో అక్కనిపెల్లి శంకరయ్య తీపి రాములు కుటుంబాలను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి కచ్చకాయల ఎల్లయ్య పాల్గొన్నారు.

● చందుర్తి: మండలంలోని దేవునితండా, జలపతి తండాలో జరిగిన తీజ్ వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పాల్గొన్నారు. గిరిజనులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు చింతపంటి రామస్వామి, ధర్మపురి శ్రీనివాస్, మ్యాకల గణేష్, బొజ్జ మల్లేశం, గొట్టె ప్రభాకర్ పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో గురువారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్ల నడుమ గిరిజన యువతులు, మహిళలు సంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం గ్రామ శివారులోని నీటి వనరుల్లో తీజ్‌ను నిమజ్జనం చేశారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలలో బోరు మోటరు ప్రారంభం

గంభీరావుపేట, ఆగస్టు 15 : గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం బోరు మోటరును ప్రారంభించారు. ఇటీవల కస్తూర్బా గాంధీ పాఠశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించిన సమయంలో బోరు మోటరు సమస్యను దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి బోరు మోటరును సత్వరమే వేయించాలని ఈ ప్రాంత కాంగ్రెస్ నేత కొమిరి శెట్టి తిరుపతికి సూచించడంతో బోరు మోటరును వేయించారు. దీంతో బోరు మోటరునుకాంగ్రెస్ నేతలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపగారి రాజు, మాజీ సర్పంచ్ భూమరాజం, గౌరీ శంకర్, ఎలుక రాజు, మల్లేశం, బంగ్ల రాజు ఉన్నారు.

ప్రశంసా పత్రాలు


ప్రశంసా పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

సిరిసిల్ల ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బందికి గురువారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా,ఎస్పీ అఖిల్‌మహాజన్‌లు ప్రశంసా పత్రాలను అందించారు. వివిధ శాఖలకు సంబంధించి 243 మందికి ప్రశంసాపత్రాలను అందించారు. పోలీస్‌శాఖ ద్వారా సేవా పతకాలు ఏడుగురు కె తిరుపతి, మనోజ్‌కుమార్, విష్ణు, ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, విజయ్, మల్లేశం అందుకున్నారు.


రమేష్, ఆర్డీవో | రాజేశ్వర్, ఆర్డీవో | చంద్రయ్య, అదనపు ఎస్పీ | శేషాద్రి, డీఆర్‌డీవో | రమేష్‌కుమార్, డీఈవో | నీరజ,డీటీవో | భాస్కర్, డీపీవో | శ్రీధర్, డీపీఆర్వో
మల్లిఖార్జున్, ఎల్‌డీఎం | జితేందర్, డీసీవో | అన్వేష్,మున్సిపల్ కమిషనర్ | చంద్రశేఖర్‌రెడ్డి, డీఎస్పీ | బి శ్రీనివాస్ | ఎం శ్రీనివాస్ | పి సుధాకర్ | ఆర్‌ఐ రమేష్
ఆర్‌ఐ యాదగిరి | ఎస్ రామ్మోహన్ | మధుకర్ | సుధాకర్ , ఎస్‌ఐ | శ్రీనివాస్ ,సీఐ | పీఆర్‌వో రమేష్ | దేవయ్య | వెంకటేష్


కవిత | వేణు | శ్రీకాంత్ | రెహమాన్ | షరీఫ్ | జయంతి | ఎస్‌ఐ రాజు | ఎస్‌ఐ జ్యోతి | ఏఎస్‌ఐ ప్రమీల | శీనివాస్ | చింతోజు భాస్కర్
డాక్టర్ సత్యనారాయణస్వామి | డాక్టర్ సంతోష్ | డాక్టర్ పెంచలయ్య | డాక్టర్ అంజిరెడ్డి | రాజేశం | అర్జున్ | జ్యోత్స్న | డాక్టర్ స్నేహ | డాక్టర్ రేఖ | డాక్టర్ అనిల్‌కుమార్ | శ్రావణ్
జోగం రాజు | మార్కండేయులు | కమలాకర్ | రాజు | పర్శరాములు | ఇందిర | మహేష్ | పర్శరాములు | నర్సింగరావు పీపీ | పుల్కం శ్రీనివాస్ | మనోజ్ , సేవా పతకం


కె తిరుపతి | విష్ణు | ప్రభాకర్ | నాగేశ్వర్‌రావు | విజయ్ | మల్లేశం | రామిరెడ్డి కలెక్టరేట్ ఏవో

వేములవాడలో నిత్య జాతీయగీతాలాపన

వేములవాడ, ఆగస్టు 15: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వేములవాడ పట్టణంలో ఇకపై నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. నిత్య జనగనమన కార్యక్రమాన్ని గురువారం విద్యార్థులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటలకు ప్రధాన కూడళ్లలో జాతీయ గీతాలపన ఉంటుందన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


వేములవాడలో జెండా ఎగరవేస్తున్న చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి


సిరిసిల్లలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆది శీనివాస్


సిరిసిల్ల గాంధీచౌక్‌లో జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి

సిరిసిల్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. . గురువారం జిల్లా పరిషత్, గ్రంథాలయ సంస్థ కార్యాలయాల వద్ద అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద, మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమీషనర్ అలీభేగ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందంచక్రపాణి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మురళి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు ఆఫీస్ వద్ద చైర్‌పర్సన్ జిందంకళచక్రపాణి జాతీయ పతకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య పాల్గొన్నారు.

వేములవాడ: పట్టణంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రాజేశ్వర్, సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వీరప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళశాలలో ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

సిరిసిల్ల టౌన్: భారత దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరగాయి. సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్‌ఎస్, సీపీఐ, టీడీపీ పార్టీ కార్యాలయాలు, బీసీ సంక్షేమ సంఘం, సిరిసిల్ల ప్రెస్‌క్లబ్, సిరిసిల్ల టౌన్‌క్లబ్, కారు, లారీ, ప్యాసింజర్ ఆటో, ట్రాలీ ఆటో, డీసీఎం, ట్రాక్టర్స్ అసోసియేషన్స్ కార్యాలయాలు, పట్టణ వీధుల్లో మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డులలో కౌన్సిలర్లు జాతీయ జెండాలను ఎగురువేశారు.

పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యానప్రసాద్, టీపీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేయగా బీఆర్‌ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. భవన నిర్మాణ చైతన్య యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం లేబర్ అడ్డాలో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడగట్ల మురళి పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణం సుభాష్‌నగర్ సీపీఐ పార్టీ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మంత్రి చంద్రన్న, అజ్జ వేణు, నల్ల చంద్రమౌళి, సోమ నాగరాజు, సదానందం, రాజమౌళి, గురువయ్య, శంకర్ పాల్గొన్నారు.

పట్టణంలోని టీడీపీ కార్యాలయం ఎదుట టీడీపీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి ఆవునూరి దయాకర్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో టీడీపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్, బీసీ సెల్ కార్యదర్శులు ఆడెపు లక్ష్మీనారాయణ, మ్యాన వెంకటేశం, దుమాల సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ ప్రకాశ్ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. డిపో అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బంది, కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణం బీసీ భవనంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార పతినిధి పర్శ హన్మాండ్లు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. సిరిసిల్ల పాతబస్టాండ్ కెప్టెన్ రంఘనందన్‌రావు విగ్రహం వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ జాతీయ జెండాను ఎగరవేశాడు.

సిరిసిల్ల పట్టణం పాతబస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్ ఎదుట అధ్యక్షుడు ఆకుల జయంత్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా దివ్యాంగుల సమితి ఆధ్వర్యంలో సిరిసిల్ల రైతు మార్కెట్ వద్ద అధ్యక్షుడు మాదాసు రాజేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సిరిసిల్ల కలెక్టరేట్ : సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌తో పాటు క్యాంపు క్యార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరేట్‌తోపాటు క్యాంపు కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే సిరిసిల్ల పట్టణంలో సెస్ కార్యాలయంలో సెస్ చైర్మన్ చిక్కాలరామారావు, చేనేత జౌళీశాఖ కార్యాలయంలో ఏడీ మిట్టకోల సాగర్, చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంతో చైర్మన్ తాటిపాముల దామోదర్, పాలిస్టర్ అసోషియేషన్‌లో అధ్యక్షుడు అడెపు భాస్కర్, యారన్ అసోషియేషన్‌లో అధ్యక్షుడు పిస్క మధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. బీజేపీ పట్టణ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, గాంధీనగర్‌లో కరీంనగర్ పార్లమెంటరీ కో- కన్వీనర్ అడెపు రవీందర్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఇల్లంతకుంట: మండలంలోని సాంత్రత్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలపరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి బుద్ధనాయుడు, సెస్‌కార్యాలయంలో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సహకార సంఘంలో చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో ఫారూఖ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ కార్యాలయంలో రాఘవరెడ్డి, బీఆర్‌ఎస్ కార్యాలయంలో పల్లె నర్సింహ్మారెడ్డి, బీజేపీకార్యాలయంలో దేశెట్టి శ్రీనివాస్, అంబేద్కర్ విగ్రహం వద్ద తడకపెల్లి భూమయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. యువజన సంఘంలో ఉప్పల అమర్, స్పోర్ట్స్‌క్లబ్‌లో మామిడి రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దేవరాజంలతో పాటు వివిధ కార్యాలయాలలో నాయకులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం పంద్రాగస్టు వేడుకలను ప్రజలు ఘనంగా జరుకున్నారు.

గాంధీ, అంబేద్కర్ విగ్రహాల వద్ద, అన్ని ప్రభుత్వ, కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాలు, కుల సంఘాలు, యువజన సంఘాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో నాఫ్‌కాప్ చైర్మెన్ కొండూరు రవీందర్‌రావు జాతీ య జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్, డైరెక్టర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబాద్ : తహసీల్దార్ కార్యాలయంలో సురేశ్,సెస్ కార్యాలయంలో డైరెక్టర్ అంజిరెడ్డి, పోలీసు ఠాణాలో గణేశ్, విండో చైర్మన్‌లు అన్నం రాజేందర్‌రెడ్డి, తన్నీరు బాపురావు, కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సురేందర్‌రావు, బీజేపీ ఆధ్వర్యంలో మెర్గు అంజాగౌడ్ జెండాను ఎగురవేశారు.

ఎల్లారెడ్డిపేట: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రామచంద్రం, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో సత్తయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం, వ్యవసాయ, మండల వనరుల కేంద్రంలో సీఐ శ్రీనివాస్, ఏవో భూమిరెడ్డి, ఇంచార్జీ ఎంఈవో రఘుపతి, సెస్ వినియోగదారుల సేవా సదన్ కార్యాలయం ఎదుట సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో కార్యాలయం ఎదుట ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, తిమ్మాపూర్‌లో చైర్మన్ సుధీర్ రావు, అల్మాస్‌పూర్‌లో వైస్ చైర్మన్ ప్రభాకర్‌లు జెండా ఎగుర వేశారు.

తంగళ్లపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఆర్డీవో రమేష్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ జయంత్‌కుమార్, పోలీస్‌స్టేషన్లో ఎస్సై సుధాకర్, సిరిసిల్ల, నేరెళ్ల ప్రాథమిక సహకార సంఘాల్లో అధ్యక్షులు బండి దేవదాస్, కోడూరు భాస్కర్ గౌడ్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బిజెపి మండల పార్టీ కార్యాలయం అవరణలో అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, టిడిపి జిల్లా నాయకుడు మచ్చ ఆంజనేయులు ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు.

వీర్నపల్లి : తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎమ్మార్వో మారుతిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురాం, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఎల్లాగౌడ్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ మల్లేశం, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ శ్రీహరి జాతీయ జెండాను ఎగురవేశారు.

వేములవాడ టౌన్ : పట్టణంలోని రాజన్న ఆలయంలో ఈఈ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. తహసీల్దార్, మండల పరిషత్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాంపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు మిడ్‌మానేరు డ్యామ్‌లోకి తెప్పలపై చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రుద్రంగి: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీలత, మండల పరిషత్ కార్యలయంలో ఏంపిడివో నటరాజ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సిరిసిల్ల ఆశోక్, సెస్ కార్యలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం జెండా ఎగురవేశారు.

కోనరావుపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయప్రకాశరావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి పోలీస్‌స్టేషన్లో ఎస్సై రాజశేఖర్ రెడ్డి సెస్ కార్యాలయంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దూస రఘుపతి జెండాలను ఆవిష్కరించారు.

బోయినపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంపై ప్రత్యేక అధికారి వినోద్, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ పుష్పలత, పోలీస్ స్టేషన్లో ఎస్సై పృథ్వీధర్‌గౌడ్, వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయం ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

చందుర్తి : స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో భాగంగా కాంగ్రెస్ జెండా గద్దె వద్ద వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఒ ప్రదీప్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్. సింగిల్ విండోలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.



గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు


ఇల్లంతకుంట మండలపరిషత్ కార్యాలయంలో...


తంగళ్లపల్లి మండల పరిషత్‌లో జెండాను ఎగురవేస్తున్న ఆర్డీవో రమేష్


రాజన్న ఆలయంలో జాతీయ జెండాకు వందనం